The First Telugu Bi weekly in Andhra Desa The only Telugu Newspaper
for H. E. H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

102717

ప్రతి సోమ, గురువారములు ప్రకటింపబడును

హైదరాబాదు, (దక్కన్)

సం॥ చందా రూ ౭-౦-౦
అర్ధ " " ౩-౧౨-౦
విడి ప్రతిక ౦-౧-౪

GOLKONDA PATRIKA

ఒక వారము తరువాత ప్రాతి ప్రతిక కోరినచో వెలకు పరిమితి లేదు.

HYDERABAD, Dn.) MODAY 27-11-33

సంపుటము ౭ | శా.శ.౧౮౫౫ శ్రీముఖనామ సం॥ మార్గశిర శు॥ ౧౦ సోమవారము ౨౭-౧౧-౧౯౩౩ | సంచిక ౫౬

టిప్పు సుల్తాను, హిందూ మత సహనము

[వి. సుబ్బరాయచెట్టి, యం. ఏ., ఇ, డి.]

టిప్పుసుల్తాను మొండి విశ్వాసముగల మహమ్మదీయుడు. ఇతరమతస్థులను పీడించువాడు గాని ఇతరమతములు సరిపడనివాడుగాని కాక తన అభిప్రాయములలో నాగరికుండై చాలముందు పోయినవాడైయుండెను."

టిప్పుసుల్తానును గూర్చిన ఈ క్రొత్త అభిప్రాయమును ఎ, సుబ్బరాయ శెట్టి యం. ఏ. బి, ఇడి. గారు ఆంధ్రచారిత్ర పరిశోధక మండలి (Andra Historical Reascarch Souieli) యొక్క జర్నలులో వ్రాసిన వ్యాసమందు అనేక రుజువులలో సమర్థించుచున్నారు.

వారు మొదట జ్ఞాపకార్థముగా కట్టబడిన కట్టడముల రుజువును విమర్శించినారు. అనంతపురం జిల్లాలో పెనుకొండ వద్ద బాబయ్యా దర్గాఅను నొక ముసల్మాను సమాధిగలదు దానిని టిప్పుసుల్తాను కట్టించెను. బాబయ్యా హిందూ ముసల్మానుల ఐకమత్యమును సాధించుటకై శక్తికొలది పోరాడి ఉభయమతములవారిచేతను పొగడ్త నొందిన నొక ముసల్మానుడు. ఇప్పటికిని ప్రతిసంవత్సరము ఉభయమతములవారు దానివద్ద ప్రార్థనలు జరుపుదురు. అనేకులు హిందువులు తమ బిడ్డలకు బాబయ్యాలని పేరుపెట్టుకొందురు. సమాధియు హిందువుల కట్టడములను బోలియుండు ఒక గుంటపమున కొక ప్రక్కను విశాలమైన ముంగిటిలో కట్టబడియున్నది. దీనివలన టిప్పు మూఢవిశ్వాసముగల ముసల్మానుడు కాదనియు, మరియు నుగూర్చిన అభిప్రాయములలో సమానభావము గల్గి అన్నిమతములను సమముగా జూచువాడనియు, శక్తికొలది హిందూముసల్మానులకు మైత్రినేర్పరచుటకు పాటుపడినవాడనియు లేనిచో హిందూముసల్మానుల ఐకమత్యమునకై పాటుపడిన బాబయ్యా అను ముసల్మానునికి టిప్పు సమాధిని కట్టించుట అసంభవమని యు తేలుచున్నది. ఇంకొకవిషయ మేమనగా, తన పూర్వులు పిలిపించిన హిందూశిల్పుల నందరిని తన హయాములో తత్తరము చేసిన ఔరంగజేబుయొక్క మూఢమతమునుగూర్చి యిదివరకే తెలిసికొనియున్న టిప్పు హిందువుల కట్టడముల లక్షణముతో బాబయ్యాదర్గా చేయుటలో నుండవచ్చునని టిప్పును ఇతరమతముల ద్వేషించు మూఢమహమ్మదీయునిగా నెంచ వీలు లేదు.

కన్నంబాడి చెరువుకట్టయొక్క పక్కరాతి పలకలో ఆరబిక్ అక్షరములలోను, పర్షియను, ఇంగ్లీషు కన్నడ భాషలలోను నుండు శాసనము టిప్పుసుల్తాను ఆకట్టను ఎన్నడో కట్టదలచి సూర్యచంద్ర నక్షత్రములు మంచిస్థానములలో నున్న సుముహూర్తమున పునాదివేసెను. దీనివలన టిప్పు హిందూ జ్యోతిష సిద్ధాంతములందు విశ్వాసము కలిగియుండెనన్నట్లు రుజువగుచున్నది ౧౫౨౫-౧౭౭౨ సం॥రపు శాసన మొకటి విజయనగర మహారాజులను, మధురానాయకులను, ఇంకను ఇతర హిందూరాజులను వారితోటి టిప్పుసుల్తానును పేర్కొని వీరి కాలములో కోయంబత్తూరు జిల్లాలో ప్రసిద్ధమైన దేవాలయ మొకటి మహాభివృద్ధిలో నుండినట్లు చెప్పుచున్నది.

శాసనములనుగూర్చి విమర్శించిన అనంతరము వ్యాసకర్త గారు నాణెములనుగూర్చి చర్చించినారు టిప్పు గారు వేసిన నాణెములలో తన తండ్రిపేరుయొక్క మొదటి అక్షరములుమాత్రము పేర్కొనియున్నను, సాధారణముగా టిప్పు నాణెములలో అతనిపేరు కానబడదు. అయినను టిప్పునకు టిప్పుతండ్రికిని ఉచిన్న భేదము మాత్రము గలదు. టిప్పు తన నాణ్యములలో టంకసాలను పేర్కొనుచుండెను. ఇందువలనఅతేదు, తన తండ్రివలెనే, తన సుఖమును ప్రధానముగా నెంచక వివేకమునే ప్రధానముగా నెంచుచుండెవనియు ప్రాచీన హిందూరాజుల సత్రముల దేశమును తప్పించుకొనుటకై యుండవచ్చును తన తండ్రిమొద గౌరవమును దెలుపుటకై తండ్రిపేరుయొక్క మొదటి అక్షరములను నాణ్యముల వేయుచుండెననియు మనము ఊహింపవచ్చును. తండ్రివలెగాక నాణ్యములపై టంకాలపేర్లను క్రమముగా పేర్కొనుటచే అతను తండ్రికంటె ఎంత ఎక్కువ తెలివిగలవాడైనదియు, ఎంత యుక్తిజ్ఞానము గలవాడైనదియు మనము గ్రహింపగలము."

టిప్పు రాజ్యమునకువచ్చిన పిదప సంవత్సరము మొదలు తనతండ్రి సమయమున ముసల్మాను ప్రభువులు ముఖ్యముగా ఔరంగజేబువంటి మూఢప్రభువులను హిజరీశకము నావచేసి మొలాదశకమును ప్రారంభించి దానిని నాణెములపైనను వ్రాయించుచుండెను ఇది ఆ శక సంవత్సరములలో హిందువుల చాంద్రమానమును బోలియున్నది మౌలూది సంవత్సరములు చైత్రశుక్ల ప్రతిపత్తునాడే ప్రారంభించుచుండెను. "కాబట్టి మనము టిప్పుయొక్క పాలనాపద్ధతి యంతయు ఆకాలపు హిందూ సిద్ధాంతములచే చాలవరకు మార్పునొంది యుండెనని తీర్మానింపక తప్పదు"

ఇట్లు వ్యాసకర్త నాణెములపై కొంతవరకు చర్చించి తొందర ముగా ఒకప్రక్కను టిప్పు మున్నట్లు చెప్పబడియుండు పేరుగల పాపముగూర్చి విచారించుచు శ్రీవిష్ణువాహనము ఆచారము మైసూరు గంగరాజులకాలములో పుట్టినదనియు అట్టిఆచారమును టిప్పు అవలంబించుటవలన అతనికి మైసూరు రాష్ట్రిసాంప్రదాయములపై ఇతరమత ద్వేషకలుషితముగాని గౌరవమునకు అదనియు ఊహించుచున్నాడు

ఈనిదర్శనము లన్నింటికి దోడుగా కొందరు చరిత్రకారుల అభిప్రాయములను గలవనుచు చెప్పినాడు మొదట పెడ్రోసెఫ్ మిలర్ అను చరిత్రకారుని అభిప్రాయమును పేర్కొనాడు

"టిప్పుసుల్తానుకు పలుమార్లు కలిగిన అపజయములన్నియు టిప్పుని హాస్యముగా విగ్రహారాధన మొదలగు హిందూకర్మలను చేయుచుండుటచే కలిగియుండెనని ఖాసిమ్ఖాన్, రహీమ్ఖాన్, అను సైనికోద్యోగులు చెప్పినట్లు సెయిలరు నవలలో ఉన్నది. దీనివలన టిప్పు హృదయములో హిందూమతము నెట్లు ప్రేమించుచుండెనో, బహిరంగముగా హిందూమత కర్మలను ఆలోచించుచుటచే ముసల్మాను ప్రజలకు ఉద్రేకము కలుగ

మఱియు దానివలన టిప్పు ప్రజలందరి అనురాగము లేనిది పరిపాలన స్థిరముగా నుండజాలదని గ్రహించినట్లు తెలియుచున్నది. అదేసమలలో అతడు జమాందార్ అను నొక ముసల్మాను ఉద్యోగిని రాజ్యముయొక్క సొత్తును అపహరించినట్లు తెలియగా, కృష్ణారావు అను హిందు ఉద్యోగి ఎదుట అవమానించినట్లు తెలుపబడినది; విశ్వాసఘాతుకుడగు ఆ ఉద్యోగికి ఏశిక్ష విధింపవలెనని కూడ టిప్పు కృష్ణారావునే అడిగియుండెను. దీనివలన టిప్పు ముసల్మానులలోనైనను చెడునడవడిని సహింపజాలనట్లును, హిందువులు సమర్థులనియు విశ్వసనీయులనియు టిప్పు దృఢముగా నమ్మియుండినట్లును తెలియుచున్నది: టిప్పు పరిపాలనలో పూర్ణయ్య ఆర్థికమంత్రిగాను, క్రిష్ణారావు కోశాధ్యక్షుడుగాను నుండుటయు, ఈయిరువురు ఉద్యోగులు హిందువులైయుండుటయు టిప్పు హిందువులు కుట్రబుద్ధిలేనివారని ఎంత విశ్వసించియుండెనో నిరూపించుచున్నది. ఇంతేకాక టిప్పు హిందూ ముసల్మానుల ఐకమత్యమునకై పాటుపడిన ఉదార హృదయుడని ౧౭౯౧లో కడపటిసారి అంగ్లేయులతో యుద్ధమునకు బోవునపుడు సయ్యద్ సాహెబుకును పూర్ణయ్యకును కలిసి కోటనొప్పగించి పోవుటవలన తెలియుచున్నది........ టిప్పు పరిపాలనలో బ్రాహ్మణులు ఇనాంభూములను అగ్రహారములను సంపాదించుకొని హాయిగానుండినట్లును, అందరివలెనే హిందువులును ప్రతివిషయములోను సరియైన న్యాయమును పొందగల్గినట్లును, వాణిజ్య వ్యవసాయము నిరాటంకముగా సాగినట్లును షెయిలరు మెచ్చుచున్నాడు.”

టిప్పుసుల్తాను శ్రీరంగ పట్టణములో హిందూదేవాలయమునొకదానిని అచ్చట పూజచేయువారిని ప్రార్థించికొనెను. బ్రాహ్మణులను ఆచటివిగ్రహమును తీసి ఇప్పుడు గంజాంశేటు అనుచోట ఉంచుటకు అనుమతించెను. దేవాలయమును పడగొట్టించి అక్కడ సుల్తాన్ మసీదు-అలా అన్యక్రొత్త మశీదును, చిన్నప్పుడు తానుఒక ఫకీరుకు మాటయిచ్చిన ప్రకారము కట్టించెను. దీనివలన టిప్పు యితర మూర్ఖరాజులవలె దేవాలయ నాశకుడుగాని విగ్రహాభంజకుడుగాని కాదనియు, తమమతసంబంధములైన ఉద్దేశ్యములను సాధించునపుడు కూడ హిందువుల మనస్సులలో ఏమనుకొందురోయని ముందుగానే ఊహించువాడనియు స్పష్టముగా నిరూపితమగుచున్నది. విశేషముగా హిందువులు నివసించు ఆదోనిలో ప్రజలను ముర్సాదిక్ అను ముసల్మాను దివాను తన యిష్టమువచ్చినట్లు పీడించుటచే అదివానును టిప్పు ఉద్యోగమునుండి తొలగించెను. దీనినిబట్టి హిందువులు అయినను ముసల్మానులైనను తన ఉద్యోగులు ఎవరుగాని బాధించినను టిప్పు అక్రిపసులకు చీవాట్లుపెట్టు అలవాటుగలవాడని మనము తెలిసికొనవచ్చును.”

స్వేచ్ఛావర్తనులగు ముసల్మానులను నియమములో నుంచుటకై టిప్పువారికి అక్కరారవల పదుగక కోటలోపలికిగాని పైటికిగాని పోరాదని ౧౭౮౭లో నిర్బంధించెను. పూర్వాచారపరాయణులగు ముసల్మానులు సంగీతమును శిల్పమును నిషేధింతురు. కానిటిప్పు పీటినేగాక యితరవిధములగు అన్ని వృత్తులను కళలను ఆదరించినట్లు కర్నల్ మైల్సుగారి ,టిప్పుసుల్తాన్, అను గ్రంథములో నున్నది.

ఆర్థికపైనిక, రాజకీయ, ఆర్థిక ఉద్యమములేగాక ప్రజల సాంఘికాచారములను గూడ టిప్పుసుల్తాను గమనించుచుండెను. పాలఘాటు హిందూ స్త్రీలు స్తనములను ముఖమునకు ఆచ్ఛాదనలేక పశువులవలె తిరుగరాదని నిషేధించుచు టిప్పుసుల్తాను ఒకరాజశాసించినట్లు పైగ్రంథకర్తయేగాక బౌరింగుగారును చెప్పుచున్నారు. మరియు సుల్తాను బహుభార్యాత్వమువల్ల జాతులు ఉదయించుచునవని ఆ ఆచారమును దూషించి

పాడు ఇవన్నియు సుల్తాను వివేకవంతుడనియు సంఘసంస్కర్తయనియు ఒకవంక హిందువులమీద విశ్వాసములను పొదుచాచారములను మరొకవంక ముసల్మానుల విచ్చలవిడిని సరికట్టుకంకణము గట్టియుండిన వాడనియు తెల్పుచున్నవి

ఆ పేకులు చరిత్రకారులు అతని ఆచారములను వ్యవహారములను వర్ణించియున్నారు వాటివల్లకూడ టిప్పువివేకహీనుడు మంచిచెడ్డలేనివాడు, మొండిపూర్వాచార పరాయణుడు కాదనియు యుక్తియుక్తుడు వివేకి నిగర్వుడు అనియు తెలియుచున్నది తనతండ్రికి పద్ధతికి విరుద్ధముగా టిప్పు కమ్మావృత్తులను మీనములను ఉంచుకొనుచుండెను ఈఆచారములను పూర్వాచార పరాయణులగు ముసల్మానులు ఇస్లాంమతవిరుద్ధములనుగ భావించిదూషింతురు ప్రార్థనలలో టిప్పుచాలానియమవంతుడై ఇస్లాంమతాను సారులకుఆదర్శప్రాయుడైయుండెను తీసివేయబడిన ఉద్యోగులు హిందువులైనను ముసల్మానులైనను వారు శిక్షననుభవించి మొదటి దుర్గుణమును వదలిన పిమ్మట టిప్పువారి మనస్సులో చింతను మాన్పుటకుగాను వారికిమరల పూర్వపుఉద్యోగ పదవుల నిప్పించువాడుక

బళ్లారిలో జనులు చెప్పుకొను కథయొకటి గలదు టిప్పుయొక్క ఆర్థికమంత్రియగు పూర్ణయ్య బళ్లారిలో టిప్పుసుల్తానుయొక్క రాతికోటలో శివాలయము కట్టించగా దాని ఖర్చంతయు టిప్పె భరించెను అక్కడి అర్చకులుకూడ వారనుభవించు ఇనాంభూములు మొదట టిప్పుచే దయచేయబడినవని చెప్పుదురు ” ఇది ఎంతనిజమో ఇంకను చారిత్రిక పరిశోధనలజేసి నిరూపింపవలసి యున్నను దీనియందు అనవసరమైనఅతిశయోక్తులు లేవందువల్ల పాఠకులకది విశ్వసనీయముగా నుండగలదు

—

పల్లెటూరి ప్రజలనివేదనము

గస్తినిషాన్ ౫౩ అనుమతిదొరకుట

కొడుమూరు　　(ఖమ్మముశా॥)

(విలేఖరి)

మ॥ ఘ॥ వ॥ నిజాముప్రభువుగారికి మనుమడు కలిగిన సంతోషమును దెలుపుటకై ఇచ్చటి ప్రజాహితసమితి కార్యదర్శిగారగు శ్రీయుత వేంకట రామారావుగారు సభచేయదలచి గస్తీనిషాన్ ౫౩ ప్రకారము అనుమతి తాలూకుదారుగారికి వ్రాసికొనిరి. దానిపైన మహాకరుణాళువులగు శ్రీతాలూకుదారుగారు అనుజ్ఞదయచేసిరి.

ఈసభ ౨౦-౪-౪౩వ తారీఖున జరుగును. సమితికార్యదర్శిగారు పలువురకు ఆహ్వానములు పంపుచున్నారు.

రైతుల కోమట్ల షికాయతుల దర్యాప్తు

దామరగిద్ద

(విలేఖరి)

ఆబకారి నెలలో సర్కిలు ఇన్స్పెక్టరుగారు దయచేసి రైతులకు కోమట్లకు ఉండిన షికాయతులను దర్యాప్తుచేసిరి. మొత్తము ౫౩ మంది బయానులు తీసుకున్నారు. శ్రీచంద్రారెడ్డిగారి షికాయతు విషయములో సమాధానము విచారించి వారి జవాబు వ్రాసికొనిరి. బహుశః వారిజవాబు ఇంకేమి యుండునో అనగా సాక్ష్యమిచ్చిన వాండ్లందరు ఝూటాలు సర్కిలుసాహేబగారు వెళ్లినారు. మంచేమి జరుగునో చూడవలయును.

బస్సుకండాక్టరు ప్రయాణీకుల అవమానించుట

నారికేళంపల్లి

(విలేఖరి)

ఇది సర్కారువారి మోటారుబస్సుల జంక్షను హైదరాబాదు నల్లగొండ సూర్యాపేట భోనగిరినుండి వచ్చుబస్సుల కిదినుండిల స్థానము. పూర్వము ఇచ్చట ఒక హోటలుండెను. అది యిప్పుడు చాలించ బడినదట. "గరం చాయ్" లడ్డూ"కోడీ" కేకలుమాత్రము వినవచ్చుచుండును.

గత నెలలో నొకనాటి సాయంత్రము ౬ గంటలతరువాత హైదరాబాదుకు వెళ్లు మోటారుబస్సు బయలుదేరుటలో నిరీక్షణయందుకు కొంచెము ఆలస్యము జరిగినది. కారణమేమనగాని నల్లగొండనుండి అప్పుడేవచ్చిన బస్సు కండక్టరు రామస్వామిగారు ఒక ప్యాసింజరుకు టిక్కెటుయిచ్చి బాకీ ఇవ్వవలెను గనుక చిల్లర ౪ పైసలుతక్కువ ఇచ్చుటకొక నారికేళంపల్లిలో అతడు పైసలు అడుగగా అమర్యాద ప్రసంగముచేసెను. ఆ తరువాత ఇన్స్పెక్టరుగారువచ్చి విచారించగా వారితో జరిగిన ప్రసంగము ఆక్షేపణ యనవసరము గాను ఉండెను. ఈవిషయమున ప్యాసింజరు అధికారులకు దరఖాస్తు వ్రాసి అధికారులకు అందిచ్చెను. ఇది వ్రాసియిచ్చుటలోను శ్రీరామస్వామిగారి అర్భాటములోను కొంత ఆలస్యము జరిగినది. బస్సు కండక్టరులు సాధారణము మర్యాదకలవారే డబ్బులుతీసికొనుటలో మాత్రము చాలక్రమముగానే ప్రవర్తించుచున్నారు. రామస్వామిగారి వంటివారి మొరటితనము నివారణమేమనగా ఇట్టి ఆదరణలు మాటిమాటికి కలుగకుండా ప్రభుత్వమువారు గట్టిఏర్పాటులు చేయవలయును.

ఈకథలోని ప్యాసింజరు నిజాముకాలేజిలోని బి. యస్సీ విద్యార్థి కనుక ధైర్యముగా మాట్లాడి షికాయతు వ్రాసి యిచ్చెను. ఇట్టిపనియే చదువురాని పెద్దగ్రామస్థునికి జరిగినచో అతడేమి చేయగలడు.

ప్రభుత్వమువారు చేసిన సౌకర్యములను జనులు క్రమముగా ఉపయోగించుకొనవలయును. ఉద్యోగస్థులు అక్రమ ప్రవర్తనము కనుపరచినచో అధికారులకు వ్రాయవలయును. వారున్యాయము చేసెదరు. షికాయతులు ఈక్రింది అధికారికి వ్రాసికొనవలయును:

డిస్ట్రిక్టు ట్రాఫికు సూపరింటెండెంటు
రోడ్ మెకానికల్ ట్రాన్సుపోర్టు సర్వీసెస్
ఎచ్. ఇ. ఎచ్. నిజాంస్టేట్ రైల్వే

బస్సులలో ప్రయాణము చేయునప్పుడు ప్రతి విద్యావంతుడును ఆందున్న పేదసాదలకు వారికిని స్త్రీలకును కష్టముగాని అమర్యాదగాని కలుగకుండునట్లు చూడవలయును. విద్యావంతుడైనందుకు అంతమాత్రము అయినను తనతోటి పాదలకొరకు సామర్థ్యము కలిగియుండుట అతనికిని ధాయకము. అక్రమము జరిగినప్పుడు పైఅధికారులకు తెలుపుటకు సందేహించరాదు.

సూర్యాపేట ఆంధ్రోద్యమము

(విలేఖరి)

ఈసంవత్సరం ఇచ్చటి గ్రంథాలయమున కొంచెము నూతనోత్సాహము ప్రారంభమైనదాయని సందేహము కలుగుచున్నది. వచ్చునదియొక ఆంధ్రదినపత్రిక మాత్రమే. ఇచ్చటికి మూడవనాడు చేరును. అనగా శనివారమునాడు మద్రాసునుండి వెలువడిన పత్రిక సోమవారమునాడు గ్రంథాలయమునకు అందుచున్నది. సంపూర్ణఏర్పాటులు జరుగవలయును.

ఇటీవల అచ్చటనొక శతావధానము జరిగినది. శతక్కర్తలు బ్రిటిషు ఆంధ్రదేశములోని యొకవిద్వాంసులు వీరిచ్చట బంధుదర్శనార్థమై వచ్చియున్నారు. ఇచ్చటి పశువైద్యాధికారిగారు వీరిపోదరులు. వీరు బ్రిటిషుఇండియాలో సంకములశాఖయందు ఉద్యోగులు. మంచివాక్చాతుర్యముకలవారు. వీరితో సంభాషణలవలన జనులయందుమిక్కిలి అభిరుచి హెచ్చుచున్నది. వీరు తరుచుగా గ్రంథాలయమునకు వచ్చుచుందురు.

సూర్యాపేట ఈరాష్ట్రములోని ఆంధ్రోద్యమమును ఆరంభించి పోషించిన ముఖ్యస్థలములలో నొకటి. ఇచ్చటి వర్తక సంఘము సుగ్రంథాలయము [illegible] సంఘము ... ఆంధ్రోద్యమ [illegible] ఇట్టి ప్రదేశమున ప్రభావము హెచ్చుగా నుండవలయును కదా

గ్రంథాలయ కార్యదర్శులు శ్రీయుత్ అమృతరెడ్డిగారు [illegible] ఆంధ్రాభిమానులు ఇట్టివారు ఇచ్చటి ఆంధ్రోద్యమ వ్యాప్తి కొరకు ఎక్కువ కృషిసలుప సర్వవిధముల తగియున్నారు

జ. దువ్వంసా॥గారి దౌరా

ప్రజాహిత సమితి కార్యదర్శితో సంభాషణ

(స్వకీయవిలేఖరి) 12-2-49 కొనమూరు

౬-౨-౪౯ తేదిన జనాబు ఖమ్మం డివిజన్ ఆఫ్సర్ సా॥గారు దౌరా విచ్చేసిరి వీరి దౌరా వరసినాతీతము, వీరికి గుఱ్ఱము అవసరము లేదు కచ్చడము అవసరము లేదు, ఎంతదూరమైనను కాలినడక వీరువేయగలరు. [illegible] పూర్వము ... లో ౭,౮ రోజులు ఉండి చుట్టుపట్టు గ్రామములు తనిఖీ చేయుటకాను ఉదయమే బయలుదేరి తనిఖీ చేసుకుంటూ వెళ్లును ఎచట ప్రొద్దుపోతే అచట పరుండి ఉదయమే పర్యటన సాగించుదురు. దివ్యాలు ఎంతమందికి ఎన్ని బాధలు తగ్గినవనుకున్నారు! వర్తకులకు [illegible] బాధ, వెట్టిలవ వెట్టిబాధ రైతులకు బన్దవెట్టి బాధ, నిగ్గనది, యీతీరు [illegible] అధికారి యింతవరకు మాతాలూకాకు రాలేదని గట్టిగా చెప్పవచ్చును

రైతులు

వీరితో తమ యిష్టమొచ్చినట్లు రైతుసోదరులు తమ కష్టసుఖములను చెప్పుకొనవచ్చును. చక్కగా వింటారు. మా గ్రామము వచ్చినప్పుడు రైతులు మరిచి [illegible] ఒక విన్నపపత్రమొకటి యిచ్చియుండిరి. జనాబుగారు [illegible] చాలా ప్రమాదంగా వున్నదని నొమ్ము [illegible] ఖమ్మం వెళ్లగానే మే స్త్రీని పంపి కొలత వేసుకొని బాగుచేయించుదుమని చెప్పినారు.

ప్రజాహిత సమితి

పురవాసి

నేను ప్రజాహిత సమితి కార్యదర్శియగు శ్రీయుత [illegible] జనాబు దువ్వం సా॥ గారు [illegible] [illegible]

[illegible] ఉద్దేశము [illegible]

[illegible] ప్రజలయందు పరస్పర సానుభూతి కలిగించి [illegible] విద్యాభివృద్ధికి ప్రోత్సాహము, గ్రంథాలయములు స్థాపించుట మొదలగునవి. [illegible] చేయవలెనని చెప్పుచున్నారు. [illegible] స్వంతశక్తులు [illegible]

కార్య: మీరు చెప్పునది నిజము. మాకింకా [illegible] గవర్నమెంటు [illegible] మేము సర్కారు వారు చేయువలసినది [illegible] ప్రభుత్వముతో [illegible] [illegible]

ను: అయితే [illegible] ఎందుకు ఇట్లా చెప్పుచున్నారు?

కార్య: అయ్యా, మాప్రదేశముకు [illegible] [illegible] [illegible] [illegible] చెప్పుచున్నారు. [illegible] గ్రామములో రైతులకు [illegible] లేవు. [illegible] చాలా ఎక్కువ [illegible] [illegible] రైతులకిచ్చి [illegible] బోధించెదము. [illegible]

ను: సంతోషము. [illegible] చాలా బాగున్నది. అంచనాలు ఎవరిని [illegible]

కార్య: అయ్యా, [illegible] [illegible] [illegible] తెలియును

ను: [illegible] చెప్పు. [illegible] ఏర్పాటు చేయుదును. ఇంతే సంగతులు—

కార్య విధంగా చెప్పుచుండును వర్తకతాలూకాలో గ్రామములలో [illegible] కొట్టు [illegible] లేదు

ను: అట్లనా అయితే వెంటనే [illegible] ఏర్పాటు చేయుదును నీవు వారిని కలిసి సంగతులు చెప్పుకొనవచ్చును

వీరివల్ల కొలదిరోజులలో రైతులకుగల చిక్కులు చాలా తొలగగలవని నమ్ముచున్నాము.

బలపాలగ్రామ ప్రజల కష్టములు

(ఒక విలేఖరి)

టప్పాలేనందువల్ల కష్టము

మహబూబు ఆబాదు తాలూకాలో చేరిన బలపాల అను గ్రామమందు జనసంఖ్య సుమారు [illegible] సుమారు ౨౦౦౦ వుండేవున్నది ఈ గ్రామమునకు పోస్టు ఆఫీసు డోర్నకల్ కావున అక్కడినుంచి ఉత్తరాలు కాని పత్రికలుకాని నెలకు ఒక్కసారి కూడ పోస్టుజవాను తీసుకవచ్చి యివ్వటం కష్టంగా వున్నందున యిప్పుడు మరా పట్వారిగారు గోలకొండ పత్రిక, ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక, భారతి యీ పత్రికలు తెప్పించుటవల్ల యిప్పటివి ఇప్పుడు అందనందువల్ల యం ఆర్, వి బుచ్చమాచారి సా॥ [illegible] గారి పేర తెప్పించుకుంటున్నారు అక్కడికి రావటం మళ్ళ సంకేతంలో యింతేకాని టప్పాఖానావుండి అక్కడనుంచి డోర్నకల్ కు రోజు ముదాము మనిషిద్వారా పోవుమందగా ఆయనికి సంకోచరానికి మామూలు యిస్తు ఆపూరిమానగా అమనిషి వస్తుపోతు సక్రమముగా పత్రికలు తెచ్చియిచ్చుచున్నాడు లేనియెడల డోర్నకల్ నుంచి యీపూరుకు టప్పారావటము యెంతకష్టమో యోచించుడు. ఈగ్రామములోనె టప్పాఖాన ఖాయంగావలయునని యెంతప్రయత్నించినప్పటికి ప్రయత్నం వ్యర్థమైనది. సర్కారువారు మంజూరి యివ్వలేదు.

బ్రాహ్మణపాఠశాల లేకుండ వుండేదుం లేదు

[illegible] మా గ్రామమున రాజకీయ ప్రాథమిక పాఠశాల [illegible] [illegible] [illegible] [illegible] పని చేస్తు వుండేది. [illegible] కొన్ని సంవత్సరముల తర్వాత రియాయలు [illegible] [illegible] పిల్లలకు విద్య చెప్పించుకొన్నందువల్ల సర్కారి పాఠశాలలో [illegible] ఒక పంతులును తీసివేసి ఒక్కరినే వుంచినారు అందువల్ల యిప్పుడు రియాయలు తెలివిలేకటలవల్ల హోల్ గ్రామమంది పిల్లలు వున్నారు రియాయలు [illegible] లేనియెడల యింతమంది పిల్లలకు ఒక్కడే విద్య చెప్పలేడుయని రెండవ పంతులును [illegible] జనాబు మహమ్మద్ సా॥గారికి [illegible] గారి [illegible] సా॥ గారికి [illegible] అని [illegible] చెప్పియున్నారు [illegible]

దేవాలయములోటు

ఆంజనేయుని దేవాలయము తప్ప యితరమైన దేవాలయములు లేవు. దేవాలయములో పూజ పునస్కారములు జరుగుచున్నవి. ప్రతిరోజు హరిభజన జరుగుచున్నది

శ్రీ యాదగిరి లక్ష్మీనృసింహస్వామివారి సన్నిధిలో జరుగబడు కైంకర్య మొక్కులు భోగాలు సేవలు అర్చనలను కమేటివారు చేసిన నిబంధనల వివరము

సేవలు	రూ॥ అ. ప.
బిజిలీ సవార్లు బాజాసహితముగా	
గరుడవాహనము	౫-౦-౦
హనుమద్వాహనము	౫-౦-౦
హంసవాహనము	౫-౦-౦
శేషవాహనము	౫-౦-౦
అశ్వవాహనము	౫-౦-౦
పొలికివాహనము	౩-౦-౦
పుణ్యకోటివాహన నైవేద్యసహితం	౧౫-౦-౦
పొన్నవాహనము	౬-౦-౦
సింహవాహనము	౫-౦-౦
గజవాహనము	౫-౦-౦
అందోళికవాహనము	౩-౦-౦
వెండి గరుడవాహనము	౧౦-౦-౦
అర్చనవివరము	
సహస్రనామార్చన ఒ॥ ౪౦	౧౫-౦-౦
డిటో ది ౨౦॥	౭-౮-౦
డిటో ది ౧౦॥	౫-౪-౦
డిటో ది ౧॥	౧-౨-౦
కుంకుమార్చన ది ౧ కి	౦-౫-౦
అష్టోత్తర అర్చన ది ౧॥ కి	౦-౫-౦
పారాయణ వివరము	
ఉపనిషత్తులు ది ౧ కి	౧-౪-౦
పురుషసూక్తము ది ౧ కి	౦-౮-౦
సుందరకాండ	౦-౧౨-౦
రామాయణ సర్గ ౧ ది ౧కి	౦-౧౨-౦
నరసింహ జపము ది ౧ కి	౦-౧౨-౦
నరసింహ సహస్రనామ ది ౧ కి	౦-౬-౦
నవగ్రహ జపము ది ౧ కి	౧-౦-౦
విష్ణుసహస్ర ది ౧కి ౧౨ ఆవర్తనలు	౨-౦-౦
డిటో ది ౧ కి ౬౪ ఆవర్తనలు	౧-౦-౦
డిటో ది ౧ కి ౩౨ ఆవర్తనలు	౦-౮-౦
అభిషేకములు	
ఉపనిషత్తు సహితము ది ౧ కి	౧-౧౨-౦
సామకాభిషేకము ది ౧ కి	౦-౮-౦
సాలిగ్రామాభిషేకము ది ౧ కి	౦-౨-౦
ప్రదక్షిణ సంకల్పారంభము	
వసతిగృహముల బాడిగలు దినంకి	౬-౪-౦
డిటో రెండవసారి ది ౪౦ కి	౪-౪-౦
డిటో మూడవసారి ది ౪౦ కి	౩-౦-౦
మొక్కులు	
కరపి దీపము	౧-౦-౦
కోడెకట్టుట	౦-౧౦-౦
కిలువుదోవ్ర	౦-౧౨-౦
మంటకట్టుట	౦-౮-౦
పుట్టు వెంట్రుకలు	
భజంత్రీల బాజాయుక్తముగ	
సన్నిధిలో తీసే	౨-౮-౦
యింటివద్ద తీస్తే	౧-౮-౦
గర్భంపనికి	౨-౮-౦
వసగులు పెండ్లిండ్ల వివరము	
బ్రాహ్మణ వివాహము నకు	౧౦-౦-౦
ఇతరులకు	౫-౦-౦
పడుగుకు వృషభయానము నకు	౫-౦-౦
* జల్లాడ	౧౦-౦-౦
పడిబియ్యము	౦-౮-౦
కేశఖండనగులు	౦-౧౦-౦
అన్న ప్రాశనము వ భీర	
పరమాన్నము లేక క్షీరాన్నము	౨-౦-౦
సత్యనారాయణ వ్రతము	౨-౮-౦
భోగాలు	
లడ్డు సేరు ౧ కి	౨-౮-౦
సిరా సేరు ౧ కి	౧-౧౨-౦
జిలేబి సేరు ౧ కి	౨-౮-౦
క్షీరాన్నము సేరు ౧ కి	౨-౧-౦
కేసరిబాత్ సేరు ౧కి	౧-౮-౦
శర్కర పొంగలి సేరు ౧ కి	౧-౦-౧
పులిహోర సేరు ౧ కి	౦-౮-౦
దధ్యోజనము సేరు ౧ కి	౦-౬-౦
వడలు సేరు ౧ కి	౦-౧౦-౦
సొండలు సేరు ౧కి	౦-౬-౦
దోసెలు సేరు ౧ కి	౦-౧౦-౦
కట్టెపొంగలి సేరు ౧ కి	౦-౮-౦
శీతలము శర్కరబి సేరు ౧ కి	౦-౮-౦
ఖీరు సేరు ౧ కి	౧-౪-౦
బజ్జీలు నూనె సేరు ౧ కి	౦-౧౦-౧
పూరీలు సేరు ౧ కి	౦-౮-౦
బూంది కారి సేరు ౧ కి	౦-౮-౦
యీమూడు వస్తువులు నేతితో చేసి	
పరిమితి ప్రతిరోజు నాడగు	
ఆనాలు లేట. అధికమీయవలయును	
గోత్రోచ్చారణ పం॥ ౧ కి	౧౩-౦-౦
శివాలయ వివరము	
రామలింగేశ్వర నందివాహనము	౫-౧-౦
డిటో కొలికివాహనము	౩-౦-౦
యేకాదశరుద్రాభిషేకము	౧-౪-౦

సమస్త భక్తాగ్రేసరులకు తెలియచేయడమేమనగా స్వామివారికి సమర్పించే వస్తువులు వెండి బంగారము బట్టలు దుప్పటి లాగి వగైరాలు యిచ్చుట మరేదే స్వామివారి ఖజానాలో జమయొనర్చుట గరజు చేయించి రశీదుపొంది సమర్పించవలయును మరిన్ని యీప్రకారము సనాతన పద్ధతులు యేర్పాటు ఆయివున్నది కావున సమస్త భక్తజనులు సద్వినియోగముగా నడువ గలరు

లోణవెల్లి పాఠశాలలో సభ

లోణవెల్లి తా॥ శిరిపురము

(ఒక విలేఖరి)

మా గ్రామ పాఠశాలయందు తేది ౧-౨ నెల ౧౩౪౩ ఫ గురువారము సాయంత్రము మూడుగంటలకు రా లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయుని వంకనుండి సభ జరిగెను

సభ వివరములు

రా॥ విఠల్‌రావు పత్తేదారు పటువారి ప్రధానోపాధ్యాయుని యిష్టానుసారము అగ్రాసనాధిపత్యమును వహించిరి సభయందు గ్రామ ముఖ్యోద్యోగులు విద్యార్థులు వైశ్యులు విశేషముగా కృషీకులు పాల్గొనిరి సుమారు రెండువందలకు మించుజనము ఉండెను ప్రధానోపాధ్యాయులగు లక్ష్మణరావుగారు పుష్పమాలికలచే మన మహామహిత వహించిన శ్రీ ప్రభువుగారి పటమును అలంకరించి తరువాత అగ్రాసనాధిపతిగారికిని మరియు యితర గ్రామోద్యోగులకును భూస్వాములకును పుష్పహారములచే అలంకారము చేసిరి అటు పిమ్మట బి చంద్రయ్య రామప్పలు అను బాలుర ఉపన్యాసము ... యాల్ బాపయ్య టి మొండయ్య అను బాలురు తెలుగునయందు యం రంగారావు జి మురళీధర్ రావు అను బాలురు మహారాష్ట్రమునందును శైవ ప్రార్థనయు ప్రభువుగారి ప్రార్థనయు మిక్కిలి మధురమధుర స్వరముతోను మరియు ... తరువాత శ్రీ బి బాలారాం సహాయోపాధ్యాయులు ఆసిఫుజాహ్ బహద్దురుగారి వంశమును ఉర్దూభాషయందు వర్ణించిరి అటుపిమ్మట జి వామన్‌రావు అను నాల్గవతరగతిలోని బాలుడు మహారాష్ట్ర భాషయందు మిక్కిలి సులభశైలిలో మనరాజుగారు తమ్ముప్రజలకై నగరమునందును రాజ్యమునందును ఒనర్చిన మేలులను వెలిబుచ్చి సభలకు ఆనందము గావించెను తర్వాత బి చంద్రయ్య అను విద్యార్థి శ్రీ ప్రభువుగారికి తన రైతులయందుగల ప్రేమను తెలుగుభాషయందు ఇట్లు తెలిపెను

మన శ్రీ ప్రభువుగారు చేసిన మేలులు లెక్కించుటకు మనతరముగాదు అయినను స ౧౩౪౨ ఫ భూమిపన్నులో నాల్గవభాగము ఆపివేసిరి మరియు ఈ సంవత్సరము అనగా స ౧౩౪౩ ఫ లో గత వర్షములోని నాల్గవభాగము మరియు ఈసంవత్సరమున అట్టి నాల్గవభాగము ఖరీపు రబీ రూపాయిని రెండు ఆణాలవంతున మాఫీచేయించిరి అట్టి ప్రభువుగారికి తమ రైతులయందుగల కరుణ ప్రేమ ఎంత మాత్రము సందేహములేదు ఇది మొదలగు విషయమును తెలిపిరి (కరతాళము) పిమ్మట శ్రీ బాలారాం అను మాష్టరు పాఠశాల విషయము ఇట్లు ఉర్దూభాషయందు తెలిపిరి సుమారు ౧౫ సంవత్సరములకు ముందు ప్రసిద్ధిగాంచిన ఇచ్చటి పత్తేదారు పటువారియగు రా రాంజీగారు అనుమానయిష్టి పాఠశాల నియమింపజేసిరి కాని కొలదిదినములలోనే పై రాంజీ శ్రీగారు పరలోకగతులైనందున పాఠశాల విషయము ఎక్కువ చెప్పగోనువారు కొంతకాలమువరకు లేకుండిరి ప్రస్తుతము పై మృతజీవిగారి పుత్రుడగు రా విఠల్‌రావు పం॥ గారు తమ తాతగారి వలెనే తెలివితేటలు గలవారు గావున పాఠశాల విషయమును, మరియు ఈ గ్రామములో జరుగు గొప్ప బజారు (హాటు) విషయమును మిక్కిలి శ్రద్ధగైకొనిరి కావున నేరాటు లక్ష్మణరావు గారు ఈపాఠశాలయందు నియమించబడిరి మరియు ఈపాఠశాల విద్యార్థుల న రా శ్రీ పండిత్ విఠల్‌రావు సా॥ బి యె ఓ, టి మొహమ్మదీయ తాలీమాత్ జిల్లాగారును మరియు రా ॥ కృష్ణాజిరావు సా బి యె బి నాజిరు తాలీమాతు గారును మిక్కిలి శ్రద్ధగైకొనుచున్నారు మరియు పై కొనుగళ్లు మొదలగునవి (కరతాళములు) తరు వాత మహారాజశ్రీ అగ్రాసనాధిపతిగారు లేచి ఈ క్రింది విషయములను వక్కాణించిరి

అయ్యలారా నాకు నేడు అగ్రాసనాధిపత్యము లభించినందుకు కడుసంతసించితిని మన గ్రామములో నెన్నడును ఇట్టి సమాజము జరుగలేదు మరియు యెవరును పాఠములు వినికవాలేదు ఇం యిబ్బాకి స్వయంగ బాలురు తమ వాక్చాతుర్యముల మించు విద్యా ప్రావీణ్యతను ఉపన్యాసపూర్వకము [లెక్చర్]గా తెలిపిరి పై విషయములకు కన్నిటికిని మూలకారణము రా లక్ష్మణరావు ప్రధానోపాధ్యాయుని పట్టుదలయే కాని రాజశ్రీగారు మన పాఠశాలయందు [స్పెషల్]గా నున్నారు కావున స్థిరముగా కొంతకాలమువరకు వుండునట్లు వ్యవహారించుము ఏకపై విద్యాశాఖాధికారులకు విన్నవించుకొనవలెను దాదాపు పదిరోజులు లక్ష్మణరావుగారు వచ్చుటచే మనపాఠశాల యింతపెరిగినది వచ్చినందులకు మనమందరము సంతసించవలెను రెండవవిషయమేమనగా మనశ్రీ మనుప ప్రభువుగారు గతవర్షములో ఆపివేసిన నాల్గవభాగము భూమిపన్ను ఫసల్ అట, మరియు యీసంవత్సరము కూడా నాల్గవభాగము ఫసల్ అటి మరియు యెనిమిదవభాగము పునాస మాఫి చేసినందులకు కడు సంతసించడమే గాక వారి ఆయురారోగ్యముల గురించి భగవంతుని ప్రార్థించవలెను (కరతాళధ్వని)

లక్ష్మణరావు లేచి సభవారికిని మరియు అగ్రాసనాధిపతిగారికిని కృతజ్ఞతను వెలిబుచ్చిరి, మరియు రైతులకు తెలియునట్లు సులభశైలిలో మాఫీ భూమిపన్నుల విషయమును వివరముగా తెలిపిరి మరియు మనశ్రీ ప్రభువుగారును నవాబు సర్ మీర్ ఉస్మాన్ అలీఖాన్ అసిఫుజాహ్ ఫతేజంగ్ బహద్దర్ మరియు వారి కుమారులగు నవాబు అజంజాహ్ (వలీ అహ్దు) బహద్దరు నవాబు మొజంజాహ్ బహద్దరు కొమారులయొక్కయు మున్నగు నవాబు మొకర్రంజా బహద్దరుయొక్క ఆయురారోగ్యములగురించి జనులందరు పరమేశ్వరుని ప్రార్థించిరి (కరతాళము)

ఇట్లు సభ ముగిసినపిదప సభవారికి చాకులేటు పంచబడి వదాయ ఒసగబడెను

గోలకొండ పత్రిక

శ్రీముఖనామ సం॥ మార్గశిర శు॥ ౧౧

సోమవారము

మెదకు ప్రజారోగ్య సాంఘిక క్షేమవారము

మెదకులో ౨౭సి ఆజూరునుండి ౩౦ ఆజూరు వరకు జరుపబడిన ప్రజారోగ్య సాంఘిక క్షేమవారము ఉత్సాహకరముగను ఆశాజనకముగను నున్నది. దీనికి వివిధశాఖల ప్రభుత్వాధికారులును స్థానిక ప్రజలును కలిసి పనిచేసి జయప్రదముగ నెరవేర్చియుండుట సంతోషమైన విషయము.

ఆరోగ్యవారములో మలేరియా కలరా ప్లేగు మొదలగు జాడ్యముల కారణములును, వాటిని రాకుండచేయు మార్గములును. వచ్చినపిమ్మట జరుపదగిన చికిత్సావిషయములును, ఇవన్నియు పటములద్వారా, యక్షిణీ దీపముల ద్వారా, నాటకముల ద్వారా వివరింపబడెను. ప్లేగును గూర్చిన సందర్భమున బోనులలో ౧౦౦౦ ఎలుకలు పట్టుకొనబడెను. మురికినీటికిగాను త్రవ్వియున్న పాతగుంటలను బాగుచేసి క్రొత్తవాటిని త్రవ్వించుటయు చెత్తకుప్పలు తీసివేయించుటయు బావులనుండి మురికి తీసివేయించుటయు, దుకాణముల పరిశుద్ధిని ప్రోత్సహించుటకై యినాములను ప్రత్యేకపర్చి యుండుటయు చాల ముఖ్యమైన విషయములు.

మన నిజాంరాష్ట్రములో ఆరోగ్యదశ చాలా హీనముగా నున్నది. జనులు అశ్రద్ధచే మురికి చెత్తల విషయమై జాగ్రత్త వహించక ఉపేక్షించుచుండుటచే జిల్లాలో గ్రామాదులు మలేరియా, ప్లేగులకు ఆటపట్టులైనవి. కాబట్టి ఈరాష్ట్రమున ఆరోగ్యవారములు విశేషముగా జరుగవలసిన యవసరము గలదు. మెదకులో జరిగినదానిని బట్టి ఊహించుచో అట్టి ఆరోగ్యవారములకు తగినంత ప్రజాభిమానము లభించగలదని నమ్మవచ్చును.

ఆరోగ్యవారముతోగూడ చేర్చి పశువులయొక్కయు కోళ్లయొక్కయు క్షేమమును గూర్చిన ప్రదర్శనములును. వ్యవసాయ గృహపరిశ్రమలు సహకారము—వీటినిగూర్చిన ప్రదర్శనలును జరిగియుండుట ప్రస్తుత రాష్ట్రస్థితికి అనుగుణముగా నున్నది. ప్రజలే గ్రామముల ఆరోగ్య పరిస్థితులను కాపాడుకొనగల్గుటకు ఇప్పటివారిస్థితి అనుకూలించదు. పలువురు దరిద్రులు అనారోగ్యముగ జీవించుటయు వారినుండి రోగములు ఇతరులకు వ్యాపించుటయు సాధారణమైన విషయమే. కాబట్టి మొదట దారిద్ర్యమును పారదోలుటకు వ్యవసాయమునందు ఎక్కువ లాభకరమైన పద్ధతులు, తీరికకాలమందు ఆదాయమునిచ్చు గృహపరిశ్రమలు స్థాపిం ముఖ్యమో అట్లె అంద రును కలిసి పనిచేయుటను నేర్పు సహకారిమున్ను ముఖ్యము. ఒకరికి సాధ్యముకాని గ్రామారోగ్యము గ్రామస్థులందరు ఐకమత్యము గలిగియుండుచో సాధ్యపడుననుటకు సందేహములేదు.

ఇట్టి ఆరోగ్యవారములు, సాంఘికవారములు, వాణిజ్య వస్తుప్రదర్శనములు ఇంగ్లాండు మొదలగు పాశ్చాత్యదేశములందు విశేషముగా జరుగుచుండును. ఈవిధముగా అచటివారు ప్రజలలో ప్రబోధముగావించి అకాలమరణములసంఖ్యను తగ్గింపగలిగినారు. నిట్టి ప్రబోధములేని మనదేశము అన్నిటికంటె హీనస్థితియందున్నది.

కనుక పైజెప్పిన ఉద్యమములు మెదకులోనేగాక తక్కిన అన్ని జిల్లాల గ్రామాదులలో శాశ్వతముగా జరుగు ఏర్పాట్లు జరుగవలసి యున్నది.

జాబులు

దేవుడువరమిచ్చినను పూజారిఇయ్యడు

మోటారుబస్సులు. స్త్రీలకుఅసౌకర్యము

ఇటీవలనే రెండుసారులు ప్రభుత్వమువారి మోటారు బస్సులలో ప్రయాణముచేయుట సంభవించినది. నల్లగొండ సూర్యాపేటలకు వెళ్లుబస్సులలో స్త్రీలు ఎక్కుటకు వెనుకనుండి ప్రత్యేకమార్గము కల్పింపబడియుండియు, వారుముందువైపు పురుషుల నడిమినుండి వెనుకభాగమునకు పోవలసినవారైరి నేను బస్సుఉద్యోగులను కారణము విచారించగా దానితాళము చెవులు తమవద్దలేవని చెప్పిరి. దీనికర్థము లేదు. బస్సుద్వారము తాళపుచెవి వెంటలేదుఅన్నచో ఉద్యోగులదే తప్పితము. ముందిట్లు జరుగనట్లు బాటసారులు ప్రభుత్వమువారికి ప్రార్థించెదరు. (ఒక బాటసారి)

భువనగిరి గ్రంథాలయములో గడబడ

(ఒక విలేఖరి)

ఇక్కడి గ్రంథాలయము స్థాపింపబడి సుమారుపదిసంవత్సరములు కావచ్చినవి. దీనికి విశాలమగు సొంత భవనము కలదు. దాదాపు ౫౦౦ వందలకుపైగ ఆంధ్ర, ఆంగ్లేయ, ఉర్దూ మున్నగు ఉత్తమగ్రంథములు చేకూర్చబడినవి. అవసరమైన ఫర్నీచరుకూడ కలదు. ఇంతవరకిది సక్రమ పద్ధతులపై స్థాపింపబడి యేలాటి యాటంకములు లేకుండ నడిపింపబడినది. కాని యీమధ్య ప్రపంచ ఆర్థిక సమస్యను పట్టిన మరవస్థ యీ గ్రంథశాలకుకూడ పట్టినట్లు, కనుపడుచున్నది. తీరసభ్యుల యాదరణ సన్నగిలినది. పరాస్త అమెరికా దేశములందు బంగారమును పాతిపెట్టుకొన్నట్లు గ్రంథాలయసహాయ్య అధ్యక్షులవారు దీనికి తాళము వైచి యేకారణముచేతనో సుమారు నెలదినములనుండి మూసివేసివారు. ఈవిషయము మధ్యస్థులవారికి కొందరు సభ్యులు తెలుపుకొనగ, నూతన యెన్నికలు గావింపుకొనుమని సెలవిచ్చినారట. వారి యాజ్ఞానుసారమే కొందరు గ్రంథాలయపు సభ్యులందరు ౧౬వ తేదీ ౪౩ ఫసలీ శుక్రవారము సాయంత్రము సమావేశమై నూతన అధికారవర్గమును ఎన్నుకొని, కొన్ని అవసర తీర్మానములను గావించుకొనిరి. అందులో ముఖ్యముగ, నూతనకార్యదర్శిగారికి పూర్వపు సహాయ్య యధ్యక్షులవారివద్ద గ్రంథాలయమునకు వేసిన తాళముచెవి మరియు గ్రంథాలయ దస్తరమును తీసుకొనుటకై అనుమతి యివ్వబడెను. తీసుపరి యేమిజరిగిన సంగతి గ్రంథాలయ నూతన కార్యదర్శిగారు పత్రికాముఖమున తెలుపు కొనెదరా! వారు మాతన యెన్నికలన్నియు, సభ్యుల తీర్మానములను గోలకొండ పత్రికలో ప్రచురించిన, గ్రంథాలయము సాధ్యమైనంతవరకు లేక, మెరుగుపడు నట్లయున్నదని ప్రజలకు తెలుపగలరా?

ప్రకటన, ఈనాముదర్యాప్తు

మజారియా దప్తరు ఇంతెజాం కమేటీ ఇస్టేటు రాజా శివరాజ బహద్దరు ధర్మవంతు అర్జు జహాని. మొఖద్దమ

ఈనాము దర్యాప్తు పెద్దరావుల్పల్లి తాలూకా అమీర్పేట.

అమీర్పేట తాలూకాలోని పెద్దరావుల పల్లి జాగీరులోని ఈనాము విరాసతు కార్వాయి దర్యాప్తుపై మహాకమాలో ప్రారంభమైనది. దావేదారు బి. రంగారెడ్డిగారు. ఈముఖ్య విషయములో యెవరికైనా వుజరు ఉన్నపక్షమున ఈ నోటీసు ప్రకటించిన ఆరువారములలోగా దరఖాస్తు వుజరుదారి పైమహాకమాలో పేషు చేయవలసినది. ముద్దతు దాటినతరువాత చేయబడే వుజరు అంగీకరింపబడదు.

హైదరాబాదు ౧౬-౭-౪౩ ఫ. | మోహతెమదు సా॥ కమేటి ఎస్టేట్ శివరాజ బహద్దర్

స్వస్తిక పత్రిక

వైస్రాయి గారికై కట్టుదిట్టములు

వైస్రాయి గారి యాగమన సందర్భమున క్రిందినియమములేర్పరుపబడినవి —

౧ అనుమానస్థులు అపాయకరులవగు క్రొత్తవారు గాని జరాయం పేషా లోకులుగాని ఆయుధహస్తులు దుర్మార్గులుగాని పిచ్చివాండ్రుగాని రాజకీయానుమానస్థులుగాని నిజాం ప్రభుత్వము మరియు బ్రిటీషుప్రభుత్వమునకు విరోధకరములగు ద్రోహాభిప్రాయము కలవారుగాని యుండగూడదు ఈవిషయములో గృహ యజమానులును, ఉత్సవమును సందర్శించు ప్రత్యేక్తి యు బాధ్యతకలిగియుండును

౩ ఉత్సవమును జూచెదులకు ప్రత్యేక్తి యు నిజాము రాష్ట్రీయుడుగా నుండవలయునే లేక సకారణముగ నిచ్చట నివసించుచుండిన బ్రిటీషిండియా ప్రాంతస్థుడుగా నుండవలయును. వీరందరివిషయమై గృహ యజమానుడు స్వయముగ బాధ్యుడై యుండవలయును

౪ వీరందరును సాధారణములగు దుస్తులలో నుండవలయును అనగా ఏవిధమగునాయుధము ప్రేలుడుపదార్థము నుంచుకొనగూడదు మరియు వీరిలో నెవరును అసభ్యముగుపనులు చేయువారుగా నుండగూడదు

౫ ప్రేక్షకులలో నెవ్వరును త్రాగియుండగూడదు

౬ ప్రేక్షకులలో నెవ్వరును ఎవరికైనను జయము కలుగుగాక! అని యరవగూడదు వైస్రాయి దంపతులకు చీయర్సు (Cheers) మాత్ర మీయవచ్చును

౭ తగువిధమున స్త్రీపురుష ప్రేక్షకులను పరీక్షించుటకును లెక్కించుకొనుటకును పోలీసువారి కధికారముండును

౮ పోలీసు కార్యస్థానమున పేర్కొనబడినవారు తప్ప నెవ్వరిని ఆవరణములలో చరనీయగూడదు

౯ ప్రేక్షకులు తమతమ స్థానములను ఉత్సవమునకు ముందుగనే చరకొనవలయును రాజవీధులలో నాసందర్భమున నడువకూడదు

౧౦ ఉత్సవ దినములలో పోలీసువారియాజ్ఞను ఉల్లంఘించువారిని అనుమతి పొందిన ప్రేక్షకులసైతము తమతమ ప్రదేశములనుండి తొలగించుటకును తరిమివేయుటకును నిర్బంధించుటకును పోలీసువారికి హక్కుండును

సర్ అక్బర్ హైదరిగారి రాక

౨౦ తే — బేగంపేటకు సర్ హైదరు నవాబుజంగు బహదురు మెహది యారుజంగు బహదురుగార్లు నిన్నవచ్చియుండిరి వీరువచ్చువరకు స్టేషనువద్ద శ్రీయుత జె టాస్కరు నవాబు మసాహాబుజంగు బహదురు నవాబు రహమతుయారుజంగు బహదురు ౧౪ యుత అర్ శ్రీయుత రంగ్ శ్రీయుత ఎంటర్ శ్రీయుత పెరి ఫ్రాన్సెస్ మొదలగువారలు కూర్చుండిరి

వారలు వచ్చినపర్యాత చాలా గొప్పగొప్ప ఉద్యోగస్థులు పేర్పాయికేగిరి ప్లాటుఫారంపయి తీరుతీరు రంగులతో పుష్పములను పొందులను కట్టబడియుండెను ప్లాటుఫారంపయి ఫోటో తీయకొనబడెను స్టేషను నుండి ప్లాటుఫారము మీగుగా మోటరువద్దకి నడచుటకు వచ్చేవరకు జనుల వేచుచు ౧౫ నిమిషముల కాలము పట్టెను

ఉద్యోగ విషయములు

అలీ నవాబు మోమిన్ ఉద్దీన్ సా॥ మున్సిఫ్ తా॥ బోధన్ గారు ౧౩ వై ప్రారంభమునుండి ౨౮ దినములు సెలవు తీసుకొనినందున వీరికి బదులు మౌల్వీ సయ్యదునసరుద్దీన్ ఉమీదువారుగారిని నియమించినారు

అలీనవాబు ముహమ్మద్ వాహెద్ నవాజుఖాన్ సా॥ మున్సిఫ్ తా॥ నిజామాబాద్ గారు ౬ వ తారీఖు నుండి ౧౦ వై వరకు ౧౪ రోజులు సెలవు తీసుకొనినందున వీరికి బదులు మౌల్వీ సయ్యదు ఉమీదువారుగారిని మున్సిఫుగా యేర్పాటు చేయబడెను

అలీజనాబు మౌల్వీ సయ్యదు ఫజలుల్లాఖాన్ సా॥ మున్సిఫ్ తా॥ కామారెడ్డిగారు ౨౩ తారీఖునుండి ౧౫ దినములు సెలవు తీసికొనినందున వీరికిబదులు మౌల్వీ సయ్యదు ఖలందరు హుసేన్ సా॥ ఉమీదువారిగారిని మున్సిఫుగా యేర్పాటు చేయనయినది

అలీజనాబు మౌల్వీ సయ్యదు నూరుల్ అలీ సా॥ మున్సిఫ్ తా॥ సిరిపూరుగారు ౧౫ తారీఖు మొదలునుండి ౧౪ బహమన్ ౧౩౪౩ ఫ వరకు సెలవు తీసుకొనినందున వీరికిబదులు శ్రీయుత గోవిందరావు బి యె యల్ యల్ బి గారిని మున్సిఫుగా నియమించినారు

యీదిగువవారు తమపదవులను పొందిరి

౨౫ దే యీరోజు కర్నలు సర్ ష్నోకస్ ట్రంచుగారు శ్రీయుత ఇ జే టాస్కర్ గారినుండి (సదరుల్మహాం మాలుగోజారి యొక్క) పదవిని పొందిరి

శ్రీయుత టాస్కరు నవాబు రసుంయార్ జంగు బహదురుగారు మౌల్వీ మొయినుద్దీన్ మహమూదు సా॥ గారి నుండి (నజామతు సుంకపుశాఖయొక్క) పదవిని పొందిరి

మౌల్వీ మొయినుద్దీన్ అహమూదుసా॥ గారు మౌల్వీ మిర్జా గులాంముస్తఫా సా॥ (రసా) గారి నుండి (సుంకపుశాఖ నాయబు నాజం యొక్క) పదవిని పొందిరి

మౌల్వీ మిర్జా గులాంముస్తఫాసా॥ రసాగారు మౌల్వీ బహావుద్దీన్ సా॥ గారినుండి సుంకపుశాఖ యొక్క మొహతమిం పదవినిపొందిరి

మార్పు

మౌల్వీ మీరు ఫయజుందలీఖాన్ సా॥ మహ్వం తాలూకాయు డివిజన్ ఉస్మానాబాదుగారిని దేగులూరు డివిజన్ నకు బదిలీ కాబడినది

షజాఅతుద్దీన్ అహ్మదు, తెహసీలుదారు మహ్వంతాలూకాయు డివిజన్ దెగులూరుగారిని ఉస్మానాబాదునకును మార్పబడినది

హైద్రాబాదు ౨౧ తే

మౌల్వీ మొయిజుద్దీన్ అహమదు సా॥ [నాయబు సాజం] గారు హజ్ నకు వెళ్ళియుండిరి వారు ౨౩ తే సోమవారం ఉదయం ౭గంటలకు కాచిగూడెం స్టేషను ద్వారా నగరమునకు దయచేతుగలరు

పక్కలో వెండి దాచియుంచుట

నాంపల్లి సుంకపుశాఖలో ఒక యువకుని వస్తువులు రుజువుచేయుచుండగా శ్రీయుత పాలక్ జీఆనుసుంఖపుశాఖ అమీనుగారు అతని పరుపుమట్టలో వుండబడిన వెండివస్తువులను కనుగొని యువకుని అసామానును భద్రపరుచుట తెలిసికొని ఆ మీనుగారు పట్టుబడిచేసి వ్యవహారచర్యకు దింపినారు

---

౨౭ దె సర్ ౧౩౪౩ ఫ శుక్రవారం హిజ్ యొక్క అన్ని వైపరాయి గారుగారు దయచేయగలరు కావున రెసిడెన్సి ఖజాన బందు వుండగలదు

రాజప్రతినిధి దంపతుల

కార్యక్రమము

బుధవారము, 29 వ నవంబరు 1933

పగలు గం 10-30 ని నాంపల్లి స్టేషనులో దిగుట
10-30 ని కుశల ప్రశ్నములు (మిజాజుపుర్సీ)
10 40 వైస్రాయిగారి యనుచరులు ఫాలకనుమా భవనమునకు బయలుదేరుట
12-0 నిజాము గారికి దర్శనమిచ్చుట
12-0 ఉస్మానియా వైద్యాలయమును హైదరాబాదు స్త్రీసమాజమును దర్శించుట [లేడీ విల్లింగుడను]
12-4 సంస్థాన ప్రతినిధులు వైస్రాయిగారి దర్శనము చేసికొందురు
1-0 వైస్రాయిగారు నైజాముగారిని దర్శించుట
1-45 భోజనము [ఫలకనుమా]
4 30 సంస్థాన ప్రధానామాత్యునియొద్ద తేనీటి విందు
రాత్రి 8-30 ని ఫాలకనుమా భవనమున బ్యాంక్వెటు విందు]

గురువారము (30 11-1933)

పగలు గం 8-1 ని సికందరాబాదులో సేద్యము
9-0 17 వ 21 వ రేసాలతో ప్రాతర్భోజనము [నాస్తా]
9 0 మిసెస్ ఇక్బాల్ గారితో "సక్యూ......" గందు భోజనము [లేడివిల్లింగుడను]
9-45 బ్రిటీషు హైందవ అధికారులకు గౌరవము రెసిడెన్సిలో దర్శనము
10-0 బస్సిలాలుపేటను దర్శించుట
10-0 నేటు ఏనికొన్వెంటును దర్శించుట [లేడీ విల్లింగుడను]
11 15 బస్సిలాలు పేటనుండి బయలుదేరి జాగీర్దారు కాలేజి మీదుగ ఫలకనుమా భవనము చేరుట
11 -0 స్త్రీవినోదసంఘము [లేడీ ...కబు] గర్ల్ గైడ్సును దర్శించుట [లేడీ విల్లింగుడను]
11 50 లేడీబార్ను శిశుసహాయక సంఘము [లేడీ విల్లింగడను]
12-1 సికందరాబాదు వైద్యశాల [లేడీ విల్లింగుడను]
1-1 రాజప్రతినిధి దంపతులు మహారాజా సర్ కిషన్ ప్రసాదు బహదూరుగారి భోజనము ఆరగింపుట
4-30 పటాలము దాటుచు సిటీని గాంచుచు మొంటు గ్రాహాములను దర్శించి షికారుచేయుట
రాత్రి గం 8-30 ని హైదరాబాదు రెసిడెన్సీలో విందు
10 0 రెసిడెన్సిలో నాట్యము (Ball)

శుక్రవారము (1 12-1933)

పగలు గం 10-1 ని జనానా కాలేజి మహబూబియా బాలికా పాఠశాల విక్టోరియా మెమోరియల్ అనాధశరణాలయము [లేడీ విల్లింగుడను]
10-30 నిజాము గారితో ఫలకనుమా భవనమున అంతరంగిక ప్రసంగము
11-30—1-0 హైదరాబాదు మంత్రులు జాగీర్దారులు మొదలగువారితో సంభాషణములు
1-0 మోజంజాహుగారితో భోజనము
5 30 హైదరాబాదు రెసిడెన్సీలో తోటవిందు
రాత్రి గం 9 30 ని కింగ్ కోటిలో విందు
11 30 సికందరాబాదు రైల్వే స్టేషను నుండి ప్రయాణము

వైస్రాయిగారు వచ్చుచేయు ఆర్భాటములు

౨౯ తారీఖు ఉదయం స్టేషను నాంపల్లి (నూర్ఖానుబజారు వద్దనుండి) త్రూపుబజారు పురానీహవేలి సిద్దంబరు బజారు నయాపుల్ షక్కర్ కోట గుల్జారుహౌజు చార్ మినారు షా లీబండ ఫలకనుమావరకు సైన్యము కొత్తవాల్ బ్రాందీ సిబ్బందులు మొదలగువారిలను నిలువబెట్టి పరీక్ష తీసుకొని ౧౦ గంటలకు ముందే గొప్ప ఉద్యోగస్థులు నాంపల్లి స్టేషనుదగ్గర నిలువబడిరి స్టేషనునుండి ఆనరబిల్ రెసిడెంటు బహద్దరు నవాబు సర్ హైదరునవాజజంగు బహద్దరు నవాబు మహదియారజంగు బహదరు కరనలు సర్ హార్నికస్ట్రంచ్ నవాబు అఖీలు జంగు బహద్దురు నవాబు వలీఉద్దౌలా బహద్దురు రాజా ఎహసాను కొత్వాలు క్లిన్ కర్నల్ మిర్జా ఖాదరుబేగు గార్లున్నూ యింకా చాలా ఉద్యోగస్థులు ఫలకనుమావరకు తనిఖీ చేయుచు పోయిరి యీ సమయము గ్రామ....... యే విధమైన సవారీలుకూడా మార్గముపై రాకూడదు మరియు ప్రజల రాకపోకలుకూడా ఆగియుండెను

సైకిలు వలన శిశువు మరణించుట

హైదరాబాదులో మహమ్మదు యుసిలిం అనువాడు షరీఫుద్దీను అను సంవత్సరపు బాలుని సైకిలుపై యెక్కించుకొని పబ్లిక్ రోడ్డు మీదుగాపయిన అతి వేగముగా పోవుచుండ అకస్మాత్తు టక్కరాయెను యువరికిని గాయములు తగిలెను వెంటనే యిరువురిని ఆసుపత్రిలో ప్రవేశపెట్టిరి సంవత్సరపు వయసు బాలుడు షరీఫుద్దీను అనువాడు మరణించెను అనంతరం గవర్నమెంటువారి వైపునుండి కేసు విచారణ కొరకు పోలీసులుల్లో కేసుపెట్టించిరి హాఫిజ్ ముస్తఫా అలీఖాన్ రెండవ నాజంగారు యీవిధముగ తీర్పుచెప్పిరి —

మహమ్మదు యుసిలిం సైకిలు ఒప్పుకొనినాడు యిప్పుడు ఇతనికి ౨౫ రూపాయిలు జుర్మానా విధింపబడినది జుర్మానా చెల్లించనిచో రెండు నెలలు శిక్షకు పాత్రుడగును ఇటీవల మరణప్రమాదములు తప్పుకూడాగలవు పబ్లికు రోడ్లపైన సిరివిగా మోటారుబండ్లు మొదలగునవి ఎరగుస్థలములలో ఎల్లప్పుడు బజారునకు పంపుచుటకు సెలవు యిచ్చుట చాలాతప్పు అయియుండును.......మాత్రమే మహమ్మదు యుసలింకు విధింపబడినది

మహారాజా [illegible] బహద్దరుగారి రాజప్రతినిధి కొరకు ప్రైవేట్ జమాలుద్దీన్ [illegible] వేయిలు రూపాయలు యిచ్చినారు

వింతలు విశేషములు

కమలాదేవిఛటోపాధ్యాయ విడాకుల గోరుట

భర్తయొక్క కాఠిన్యము కారణము

కమలాదేవి ఛటోపాధ్యాయ తనభర్తయగు హారీంద్రనాథ ఛటోపాధ్యాయుడు వ్యభిచారమునకొలపడనియు తనను చాలా బాధించుచున్నాడనియు బొంబాయి ప్రధాన న్యాయాధిపునివద్ద విడాకులకై పిటీషనుపెట్టెను మొదట అమెతన పిటీషనును రహస్యముగా వినవలసినదిగ ప్రార్థించెను. కాని న్యాయమూర్తులు అందుకునిరాకరించి బహిరంగముగా విచారణజరిపిరి. పిటీషనులో ప్రతివాది త్రాగుబోతనియు, తననుకొట్టి తిట్టుటయేగాక ఒకభారత క్రైస్తవస్త్రీని ఉంచుకొనియున్నాడనియుఇది బహిరంగముగా నేనన్నియు ఆమె తెల్పెను. మఱియు అనేకపర్యాయములు తనకును ప్రతివాదికిని ప్రస్తుతము తనవశమందున్న బిడ్డవిషయమై పోట్లాటలు జరుగుచున్నవనియు, బిడ్డక్షేమమునకై భర్తనువదలివేయవలసి వచ్చినదనియు ఆమె చెప్పెను. భర్తపుదుచ్చేరిలో నుండగా సమనుపోయెనుగాని భర్తకోర్టులో స్వయముగాగాని ప్రతినిధిద్వారాగాని హాజరుకాలేదు. కమలాదేవి ఇప్పుడు జామీనుపై వదలబడియున్నది. రాబోవువారము మరల నీ కేసు కోర్టులో జవాబుచెప్పుటకై హాజరుకావలసియున్నది.

—

మంగలివాండ్ల జందెముపై కొట్లాట

—

అలిపూరులో మంగలివాండ్రు కొందరు జందెము ధరించుటకు ప్రారంభించియుండిరి. భూపాల్ ... 5 మంగలివాండ్రకు జందెము వేసికొను హక్కులేదను పక్షమునకు ... పక్షమువారికి నీ కసితీర్చుకొనదలంచి వారినాయకుడగు రమమాయ్యయింటలో ఒకరోజు ... మందితో ... అతనితల్లినిఇంటిపెట్టెలను సామానులను పగులగొట్టి ... నగదుతోను నస్తువులతోను పారిపోయిరి. ... పోలీసువారు భూపాల్ ... మరి కొందరినియు విచారణచేయుచున్నారు.

—

... కల దిగుమతి

—

జపాను దేశమునుండి గత మూడుసంవత్సరములలో ... దిగుమతి అయినవి:—

1930—193[illegible]	రు 20,025
1931—1932	28,219
1932—1933	2,53,443
1933 ఏప్రెల్ నుండి జూన్ వరకు:	90,968

చతుర్ముఖ పారాయణులారా! ఎంతడబ్బు జపానుకు పంపుచున్నారో చూడండి. ఈ జపాను ... మూలకముగా మన దేశములోని ... కల ఫ్యాక్టరీలు నాశనమగుచున్నవట! విన్నారా!!

పచ్చిపనికోలుకు బ్రతికెను

—

ఇటలీపాడువాలో మూడేండ్ల వయసగల బాలుడు ఊపిరి ఆడక చనిపోగా తండ్రిచావుసర్టిఫికెట్టును రిజష్టరు ఆఫీసుకు తీసుకొనివెళ్లెను అయితే మరియొకడాక్టరు పిల్లవానిని పోయినవ్యయము గాచూడదలచెను. పిల్లవాడు ఆసుపత్రికి కొనిపోబడెను. అచ్చట మెడముందరి భాగములో ఆపరేషనచేసి గాలిని ఊపిరితిత్తులకు పోవగొట్టముగుండా పంపబడెను ౨౦ నిముషములలో బాలునికి మొదటిసారి ఊపిరి ఆడసాగెను కొంతకాలమైన పిమ్మట ఊపిరిసరిగా ఆడుచు గుండెకొట్టుకొనిసాగెను కొన్నిగంటలలోనే బాలుడు కండ్లు తెరచి ఏమియు నెరుగనట్లులేచెను పిల్లవాడు సంతోషభరితులైన తల్లిదండ్రులను చేరుకొనెను

—

ఇండియా సెక్రటేరియటులో స్త్రీలకవకాశము

—

ఇండియా ప్రభుత్వముయొక్క సెక్రటేరియటు ఆఫీసులలో ఖాలీలుయేర్పడినప్పుడు యూరపీయ స్త్రీలుగాని ఆంగ్లోయిండియను స్త్రీలుగాని వీరివలెనే భారతీయస్త్రీలును ఆఉద్యోగములకోరవచ్చుననియు అయితే యిన్ని స్థానములుమాత్రమే భారతీయులకు యిన్ని యితరులకు అని ఏర్పాటుచేయలేదనియు భారతశాసనసభ (అసెంబ్లి) లో ... గారు ఒకసభ్యుని ప్రశ్నకు జవాబిచ్చిరి వివాహమైన స్త్రీలకు సైనిక వైమానిక ప్రధాన కార్యాలయములందును, పోష్టుటెలిగ్రాఫుశాఖయొక్క కొన్నిశాఖలలోను మాత్రమే ఉద్యోగము నిషిద్ధమైనదని హోంమెంబరు చెప్పెను

—

మొహరుమాదిరి శిశువు

గ్వాలియరులో చిత్రవిచిత్రములగు శిశువులు జన్మించినట్లు తెలిసినది. రూపకేత అను పల్లెలో ఠాకూర్ శ్యాంసింగు యొక్క భార్య ఒక్కసారి మగ్గురు బిడ్డలను కనగా ఒకటి చచ్చెను కిశోరఘరులో ఒక చత్రసాసీవాని భార్యకు 2 గుడ్డు బిడ్డలు ఒకేసారి పుట్టి వరుసగా చనిపోయిరి షేరాపలో మియాబక్ష అను జైన్తవాని భార్యను మొహరునుపోలియుండు శిశువును గనెను ఆ శిశువు మొదట పారవేయబడెను కాని రాత్రి తల్లివద్దకు వచ్చి బందుకొనెను ఉదయము అది చంపబడెను అంతట తల్లియు చచ్చెను

నక్కలనోళ్ల మన్నుగొట్టిన శవము

కలకత్తాలో కాళీమిత్ర శ్మశానమునకు ఒక లాయరు భార్య (౨౫ సం[illegible]) యొక్క శవము పూడ్చబడుటకై కొనిపోబడగా శ్మశానపు రిజిస్ట్రారు శవములో జీవచిహ్నములను గుర్తించి బంధువులను డాక్టరును పిలుచుకొని రమ్మనెను. డాక్టరు వచ్చి శవమునకు ఇంజక్షన్లను ఇవ్వగానే ఆలోక స్మృతికివచ్చి లేచెను. అందరును ఆశ్చర్యపడిరి

చీరెపై ఉపన్యాసము

అలహాబాదులో ఇసబెల్లాథోబర్ను కాలేజి సాంవత్సరికోత్సవమునాడు విద్యాశాఖాధ్యక్షులగు మెకంజి దొరగారు ఉపన్యాసములో భారతీయ స్త్రీలు ధరించు చీరెను అమితముగా పొగడిరి. భారతీయస్త్రీలు ఒకరు తలపైన చీరె ధరింతురనియు మరియొకరు భుజముపైమాత్రమే ననియు ఇట్లు అనేకతరహాలుగా ధరింతురనియు అట్లే రంగులును ఇంద్రధనస్సులోని వాటికంటెను వివిధ పుష్పవర్ణములకంటెను అనేకరకములు చీరెలలో గలవనియు, అఖునరాణిమొదలుకొని కూలీదానివరకు నీ రెకట్టులో అందమున్నది సాధారణమనియు, భారతీయస్త్రీలకు ఆంగ్లేయవిద్య ఉత్సాహపంచమును అధికము చేయగల్గినను వారు ఆంగ్లేయస్త్రీల వేషమును అనుకరించుట సరిగాదనియు మెకంజిగారనిరి

కూరగాయలపండ్ల దిగుమతి

(1) జపానుదేశమునుండి ఈ క్రింద వివరించిన ఖరీదుగల కూరగాయలు, పండ్లు ఇండియాకు దిగుమతి అయినవి —

1928—1929	రు 22,632
1929—1930	30,129
1930—1931	40,225
1931—1932	60,984

(2) అమెరికా దేశమునుండి ఈ క్రింద వివరించిన ఖరీదుగల కూరగాయలు, పండ్లు ఇండియాకు దిగుమతి అయినవి —

1928—1929	రు 8,798
1929—1930	56,202
1930—1931	2,75,097
1931—1932	4,98,010

3. ఇంకా [illegible]నుండి, దక్షిణాఫ్రికానుండి కూడ కూరగాయలు, పండ్లు వచ్చుచున్నవట

భోగపరాయణులారా! మీ జిహ్వాచాపల్యమును తృప్తిపరచుటకై ఎంతడబ్బును విదేశములపాలు గావించుచున్నారో మనసునకు తెచ్చుకొండి.

ఈ దిగుమతుల మూలకముగా మనదేశములోని ఫలవ్యవసాయము కొనువారులేక పాడగుచున్నదట! అయ్యో!!


గ్రంథపరిచయము

ఆంగ్లేయౌషధ గుణదీపిక

౧

(గ్రంథకర్త దొరకుస్థలము — చి. సేతుమాధవరావు గాంధీనగరము బెజవాడ)

ఈ గ్రంథము పేరు తెల్పునట్లు ఇందు ఆంగ్లేయౌషధముల ప్రయోజనములు గుణములు వివరింపబడియున్నవి ఒక్కొక్కరోగమునకు ఒక్కొక్క ఔషధమును వాడునపుడు ఏ ఏ ప్రమాణముగా పుచ్చుకొనవలెనో అదియు తెలియబరచబడినది. ఇంతేకాక గ్రంథముతుదలో రోగములను మొదటచెప్పి వాటినివారణకు ఏఏ రసాయన పదార్థములను ఏఏ ప్రమాణములతో ఉపయోగింపవలెనో అదియు తెలుపబడినది. గ్రంథారంభములో వ్యాధినికనుగొను విధములు చికిత్సాభేదములు దిఙ్మాత్రముగా నిరూపింపబడియున్నవి అంతనను గ్రంథమునందు ముఖ్యమైనవి ఔషధముల పేర్లొసంగుటయు వాటి వివిధగుణములను క్రమముగా నిరూపించుటయు నైయున్నది. ఔషధమిట్టియని రెండు మూడు రసాయన పదార్థముల కలుపుటలోగల యర్థమున్న తెలియజేయబడుటచలన కలుపువిషయములో మెలకువగలుగుచున్నది. విషయమంతయు సులువుగా అర్థమగు తెలుగుభాషలో వ్రాయబడియున్నది సాధ్యమైనంతవరకు ఔషధముల ఆంగ్లేయ నామములకు వాడకలోనుండు తెలుగు వ్యవహారపదములు తెలుపబడినవి ఈగ్రంథమును ప్రతివారును చదివి తెలిసికొనుటవలన పత్రికలలో ప్రకటింపబడిన మందులను తోచినవాటినెల్ల అజ్ఞానముగా ఎంతప్రమాణముగానంటె అంతప్రమాణముగా గ్రహింపక సరియైన విధమున గ్రహించుటకు అవకాశముకలుగును. ఆయుర్వేదము చదివినవారి ఆంగ్లేయౌషధములను దీనిసహాయ్యముతో సాధించుటకు అభ్యసింపవచ్చును





వర్తకులకు లాభము

గోలకొండ పత్రికయందు ప్రకటనవేయించి మీవ్యవహారమునందు లాభముపొందుడు. ఈపత్రిక నిజాంరాష్ట్రమునందంతటను బ్రిటిషిండియాయందును విరివిగాప్రచారముచేయుచున్నది. ప్రకటనరేట్ల వివరములకు—«మేనేజరు గోలకొండపత్రిక» హైద్రాబాదు, అని వ్రాయుడు.

కార్డులు, ఖుబూలయతులు

ఇచ్చి పుచ్చుకొనువారికి అనుకూలమగునట్లు మంచి పద్యములు చేర్చి, అందమగు కాగితముపై ముద్రించబడినవి. ౧౦౦ కి రు ౨ లు. టపాఖర్చులు ప్రత్యేకము.

ప్రాంసరీనోట్లు

బలిష్ఠమగు కాగితమున ముద్రించబడినవి ౧౦౦ కి రు ౨ లు. టపా ఖర్చులువేరు మరియు, ఇతర ముద్రణపనులు సిద్ధముచేయబడును.

రశీదు ఫారములు, చెక్కు ఫారములు దరఖాస్తుఫారములు, టికెటు బుక్కులు, ఆహ్వానపత్రములు మొదలగునవి ఆర్డరు ప్రకారము సిద్ధముచేసి యివ్వబడును.

గోలకొండముద్రాక్షరశాల
త్రూపుబజారు, హైద్రాబాదు

REG No N 45 Reg. No. M 218!

~~Manager, Reddy & Co.~~



Printed and published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad Editor K. Balakrishna Reddy.